# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

బుధవారం 3 ఏప్రిల్ 2024

పేజీలు : 10


## కాంగ్రెస్, బీజేపీల మధ్యనే పోటీ

చేవెళ్ల ఎంపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి

2 లో



# ఎన్నికలు లేకుంటే కేసిఆర్ బయటకు వచ్చేవారా : సిఎం రేవంత్‌రెడ్డి

- తుక్కుగూడలో ఈ నెల 6న జన జాతర సభ స్థల పరిశీలన
- జాతీయ స్థాయి మేనిఫెస్టో విడుదల



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూన్న సిఎం రేవంత్‌రెడ్డి



తుక్కుగూడలో సభ స్థల పరిశీలిస్తున్న టిపిసిసి,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 2): ఎన్నికలు లేకుంటే మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ బయటకు వచ్చేవారా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ ఫ్యాబ్ సీటిలో రాజీవ్‌గాంధీ ప్రాంగణాంలో ఈ నెల 6న జన జాతర బహిరంగ సభ స్థలన్ని మంత్రి శ్రీధర్ బాబుతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.... ఈ నెల 6న జరిగే బహిరంగ సభకు ఏఐసిసి ముఖ్య నాయకులు సోనియా గాంధీ , రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ , మల్లిఖార్జున కార్గే ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్ని జాతీయ స్ధాయి మేనిపేటో విడుదల చేస్తారని తెలిపారు.తెలంగాణలో జరిగే ఏఐసీసీ కాంగ్రెస్ కమిటీ మేనిఫెస్టో జన జాతర సభతోని దేశ వ్యాప్తంగా జరిగే పార్లమెంట్ ఎన్నికలకు శంఖారావం తెలంగాణ నుండే పూరించడం జరుగుతుందని ఆయన వివరించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత మిగతా హామీలను నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు తెలంగాణలో ఉన్న రైతులు ఇప్పుడు గుర్తుకు రావడం సంతోషకరమని ఆయన అన్నారు. ఆయన అధికారం కోల్పోగానే పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే 65 లక్షల ఖాతాలలో రైతు బంధు డబ్బులను జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కేసీఆర్ చేసిన పాపాలు ఆయన పిల్లలకు తగిలి ఆయన బిడ్డ జైలుకు పోవడం జరిగిందని అన్నారు. అయినా మీ కుటుంబం పట్ల మాకు సానుభూతి ఉందని అన్నారు. గతంలో మీరు చేసిన పాపాలు మాకు అంటగాడుతున్నారని ఆయన విమర్శించారు. గతంలో వానలు పడకనే నేడు నీటి ఎద్దడి సం తరించుకుందని అన్నారు. మీ ఖాతాలలో 1500 కోట్ల దోపిడీ జరిగిందని ఆయన అన్నారు. రైతులు, విద్యార్థులకు మేలు జరిగేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని అది జీర్ణించుకోలేకనే కేసీఆర్ కళ్ళు మండుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. దేశంలో రద్దయిన వెయ్యి రూపాయల నోటు మాదిరిగా కేసీఆర్ బతుకు అయ్యిందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏమైనా కేసీఆర్ కు జాగీరా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రతిపక్షాల గొంతు నొక్కదని ఆయన తెలిపారు. తెలంగాణలో ప్రజా పాలన కొనసాగిస్తామని ఆయన అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం లాగా కమిషన్ల దందాలు చేయమని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో లబ్ధి పొందేందుకే కెసిఆర్ నాటకాలు ఆడుతున్నారని అన్నారు. కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. గత ప్రభుత్వం లెక్క కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు ఫామ్ హౌస్‌లో సినిమా వాళ్ళ గెస్ట్ హౌస్‌లో పడుకోవడం లేదని ఆయన అన్నారు.తెలంగాణలో పెండింగ్ లో ఉన్న పనుల కోసమే ఢిల్లీకి వెళ్లి రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవి, చల్లా వంశీ చంధ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, అనితారెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రె డ్డి రంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మల్ రె డ్డి రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి,నియోజకవర్గ నాయకులు ఏనుగు జంగారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ్మారెడ్డి, ఇంచార్జ్ ఎంపీపీ సునీత అంధ్యానాయక్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్02)ః : పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. మిగతా 3లో



# ఉద్వేగాలు కాదు.. ఉద్యోగాలు కావాలి..

- యువతకు కేటీఆర్ సూచన
- కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేస్తే బీజేపీకే లాభం
- బీజేపీకి సత్తా ఉంటే మల్కాజిగిరికి ఏం చేశారో చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్





షామిర్ పేట,మేజర్ న్యూస్(ఏప్రిల్,02) : జై శ్రీరాం నినాదం కడుపు నింపదు.. ఆ నినాదం నీకు ఉద్యోగం ఇవ్వదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఉద్వేగాలు కాదు.. ఉద్యోగాలు కావాలి అని కేటీఆర్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని అలియబాద్ చౌరస్తా లోని సీఎంఆర్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మల్లా రెడ్డి, పార్లమెంట్ బీఆరెస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి లతో కలసి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఈ రాష్ట్రంలో నిజమైన సెక్యులర్ పార్టీ ఏదైనా ఉందా.. అంటే అది కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ మాత్రమే. మనిషిని మనిషిగా చూసే పార్టీ.. మతం కోణంలో చూడని పార్టీ కూడా బీఆర్ఎస్సే. యువత ఎవరైనా జై శ్రీరాం అంటే సముదాయించాలి. జై శ్రీరాం అనే నినాదాం కడుపు నింపదు.. నీకు ఉద్యోగం ఇవ్వదు.. ఉద్వేగాలు కాదు.. ఉద్యోగాలు కావాలి.. కొట్టాడేటోళ్లు కావాలి.. మీ కోసం పార్లమెంట్‌లో కొట్లాడేవాళ్లు కావాలని యువతకు విడమరిచి చెప్పాలని కేటీఆర్ సూచించారు. మిగతా 3లో

# కాంగ్రెస్, బీజేపీల మధ్యనే పోటీ

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 2) ః పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్యనే పోటీ ఉంటుందన్ని చేవెళ్ల ఎంపీ, కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం చేవెళ్ల ఇంచార్జి పామెన భీంభరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డితో కలిసి ఎంపీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.... హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి రోడ్డు నిర్మాణంకు వెయ్యి కోట్లు టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. తొందరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ , బీజేపీ పార్టీల మధ్యనే పోటీ ఉంటుందన్నారు. నిండు మనస్సుతో ఆశీర్వాదించి మరోసారి చేవెళ్ల ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించే విధంగా అవకాశం కల్పించాలన్నారు. అందకుముందు వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.... చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ఆర్థిక విధ్వంసం చేశారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈసమావేశంలో మాజీ డీసీసీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, కాలుష్యనియంత్రణ మండలి సభ్యుడు సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు జనార్దన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, జ్యోష్న, బల్వంత్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి బండారు ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02) విప్లవ వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని గౌడ సంఘం నాయకులు చెప్పారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలో పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 17వ శతాబ్దంలోనే తెలంగాణలో విప్లవ బీజాలు నాటిన గొప్ప వీరుడు పాపాన్న గౌడ్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని వారుకోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అల్లాజీ గౌడ్, కుమార్, రవి, నిరంజన్, యాదయ్య పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 2) ః సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 314వ వర్ధంతిని పురస్కరించుకుని చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు వసంతం, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, గుండాల రాములు, పాండుయాదవ్, మల్లేష్‌యాదవ్, పడాల రాములు, పెంటయ్యగౌడ్, పడాల ప్రభాకర్, లొంక శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# పట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ రాజీనామా



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తూ మంగళవారం రోజున రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ కు రాజీనామా లేఖను సమర్పించడం జరిగింది. ఇబ్రహీంపట్నం కౌన్సిలర్లు ఆకుల యాదగిరిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా ఏప్రిల్ 4వ తేదీన ప్రభుత్వం అవిశ్వాస తీర్మానానికి తేదీ ఇవ్వడం జరిగింది. ఇదిలా ఉండగా రెండు రోజుల ముందే అన్యుహంగా వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి తన పదవికి రాజీనామా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల యాదగిరి మాట్లాడుతూ వైస్ చైర్మన్ గా పదవికి అనివార్య కారణాలవాళ్ళ కౌన్సిల్ పరిస్థితుల ప్రభావం వల్ల నా యొక్క పదవిని రాజీనామా చేస్తున్నాను. అదేవిదంగా రాబోయే కాలంలో మీయొక్క మద్దత్తుతో రాజకీయాలల్లో కోనసాగుకుంటూ మీ మధ్యలో ఉంటూ మీకు సేవ చేస్కుంటూ కొనసాగుతా అని అదేవిదంగా మున్సిపాలిటీలో గత 2 సంవత్సరాలనుండి కొనసాగుతున్న రాజకీయ గందరగోళ పరిమానాలు మున్సిపాలిటీ కౌన్సిల్ యొక్క మోసపురిత రాజకీయల వల్ల ఈమాడ లేక రాబోయే కాలంలో మంచి వ్యక్తులను గెలిపించి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిరక్షణ ప్రజలే కాపాడాలని కోరుకుంటూ మీరు ఇచ్చిన పదవులు గత 40సంవత్సరాల నుండి మా కుటుంబాన్ని నన్ను గెలిపించిన ప్రజలకు ధన్యవాదలు తెలువుకుంటూ ఇబ్రహీంపట్నం ప్రజలు వుర ప్రముఖులు, విజ్ఞ్యులు, వివేకులు, మేధావులు, ప్రజా ప్రతినిధులతో సన్నిహితులతో సంప్రదించి అందరు ఇచ్చిన సూచన మేరకే సంతోషంగా వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నాను అందరు గౌరవించి నాకు మద్దతూ తెలపాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## జిల్లా బార్ అసోసియేషన్ కోశాధికారిగా గుర్రంపల్లి కేరిత్ కుమారి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02) : శంషాబాద్ మండల పరిధిలోని చౌదర్‌గూడ గ్రామానికి చెందిన గుర్రంపల్లి లక్ష్మమ్మ-జంగయ్యల 8వ సంతానమైనకేరిత్ కుమారి 2010 నుండి న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ 28 మార్చ్ 2024న ఎన్నికల్లో పాల్గోని కోశాధికారిగా పోటీచేసి 1434 ఓట్లు సాధించి 629 ఓట్ల మెజార్టీతో తన ప్రత్యర్థిపై విజయం సాధించి ఏప్రిల్ 01న బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కేరిత్ కుమారి మాట్లాడుతు... తనకు సహకరించిన తోటి బార్ అసోసియేషన్ సభ్యులకు, సీనియర్ న్యాయవాదులకు, తనను బలపర్చిన ఇండియన్ లీగల్ ప్రొఫేషినల్ అసోసియేషన్ (ఎల్‌పిఏ) సభ్యులందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియ చేశారు. నాకిచ్చిన బాధ్యతను క్రమశిక్షణతో బార్ అసోసియేషన్ సూచనల మేరకు అహర్నిషలు వక్తివంచన లేకుండ పనిచేస్తానని నాబాధ్యతను సక్రమంగా నేరవేరుస్తానని ఆమె ఈ సందర్బంగ తెలియ చేశారు.

# భాస్కర్ ఆసుపత్రిలో బేబీ కిట్స్‌ను అందించిన జనసేన నాయకుడు మనీష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02) : మానవ సేవే మాధవసేవగా ప్రతి ఒక్కరూ సాటి మనిషికి తోచిన సాయం చేయాలని జనసేన నాయకుడు మనీష్‌గౌడ్ అన్నారు. సమాజంలోని పేద ప్రజలకు సేవ చేయాలని పవన్ కల్యాణ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు. అందులో భాగంగా మంగళవారం భాస్కర్ ఆసుపత్రిలో చిన్నారులకు బేబీ కిట్స్‌ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మనీష్‌గౌడ్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ తరపున నిరంతరం ప్రజల్లో ఉంటూ తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కృతికరెడ్డి, క్రాంతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత జాతీయ రహదారి డిజైన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): షాద్‌నగర్ పాత జాతీయ రహదారి డిజైన్‌ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐదు కిలోమీటర్ల దూరంగల పాత జాతీయ రహదారికి కొత్త శోభ రానుందన్నారు. ఆరు ఫీట్ల మీడియం ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అత్యాధునిక పద్ధతుల్లో పాత జాతీయ రహదారి నుంచి రాయికల్ టోల్‌ప్లాజా వరకు రహదారి నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ అధికారి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శారదా లక్ష్మీనరసింహస్వామి ఆలయలో షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 02): మంగళవారం నాడు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ శారద లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు పరమ పూజ్యశ్రీ జగద్గురు శంకరాచార్య స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతీ స్వామి వారి ఆధ్వర్యంలో జరిగాయి. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్రెడ్డి ప్రతీక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం చల్లా కవిత బాల్ రెడ్డి కి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు,కార్య నిర్వహణ అధికారి డాక్టర్ బి.ఎస్ రవిశంకర్, ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, హరిబాబు, వెంకటేశ్, కాలనీ అధ్యక్షుడు వంటేరు నరసింహారెడ్డి, మహిళలు కాలనీవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీవాసుల సమస్యలు మేయర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా...

★ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బొయపల్లి రాఘవేంద్ర రెడ్డి



బాలాపూర్ నేచర్ న్యూస్( ఏప్రిల్ 02): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ హనుమాన్ నగర్ కాలనీలో పర్యటించిన మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి తో పాటు పలువురు నాయకులు పర్యటించి పలు కాలనీలలో కాలనీ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్న మేయర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, షేఖా, కృష్ణారెడ్డి,శ్రీనివాసరావు తిరుపతిరెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఉద్వేగాలు కాదు... ఉద్యోగాలు కావాలి





**మొదటిపేజీ తరువాయి...**

**బీజేపీకి సత్తా ఉంటే.. మల్కాజ్‌గిరికి మోదీ ఏం చేశారో చెప్పాలి..?**

ఈ దేశాన్ని ప్రధాన మంత్రిగా మోదీ పదేండ్లు పాలించారు. అదే పదేండ్లలో కేసీఆర్ సీఎంగా ఉన్నారు. కేసీఆర్ ఏం చేశారంటే ఎన్నో కార్యక్రమాలు మనకు కనిపిస్తున్నాయి. ప్రతి కుటుంబం ఏదో ఒక సంక్షేమ పథకంతో లాభపడ్డది. కానీ మోదీ ఏం చేశారంటే చెప్పలేరు. అదే మాటను ఈటల రాజేందర్‌ను అడుగుతున్నా.. నీకు దమ్ముంటే, బీజేపీకి సత్తా ఉంటే.. మోదీ ప్రభుత్వం మా మల్కాజ్‌గిరి పార్లమెంట్‌కు ఏం చేసిందో చెప్పి ఓటు అడగాలని ఈటల రాజేందర్‌ను డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు.

**మేం రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతలేం...**

తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం చేసిందేమీ లేదు. దేశంలో ఎన్నో మెడికల్ కాలేజీలు ఇచ్చిండు.. కానీ మనకు గుండు సున్నా. మనకు ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇవ్వలేదు. కొత్తగా ఒక్క విద్యాసంస్థ ఇవ్వకుండా ప్రధాని కాలయాపన చేశారు. ఏం చేశారంటే జై శ్రీరామ్ అంటరు తప్ప.. చెప్పుకునేందుకు ఏం లేదు. మేం కూడా జై శ్రీరామ్ అంటున్నం. కానీ మేం రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతలేం. యాదాద్రి కేసీఆర్ అద్భుతంగా నిర్మించారు.. దాన్ని రాజకీయంగా వాడుకోలేదు. నిజమైన హిందువు ధర్మాన్ని ఆచరిస్తున్నాడు. దేవుడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడు అని కేటీఆర్ పేర్కొన్నారు.

**ఈటల రాజేందర్‌కు సిగ్గు అనిపించాలి..**

రైతు రుణమాఫీ గురించి మాట్లాడేందుకు ఈటల రాజేందర్‌కు సిగ్గు అనిపించాలి. కేసీఆర్ ప్రభుత్వంలో ఈటల ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు మొదటి టర్మ్‌లో రూ. 16 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం. రెండో టర్మ్‌లో కరోనా ఉన్న రూ. 19 వేల కోట్లకు గానూ రూ. 14 వేల కోట్ల రుణమాఫీ చేశారు కేసీఆర్. మోదీ ప్రభుత్వం 10 ఏండ్లలో రూ. 14 లక్షల కోట్ల రుణమాఫీ చేసిండు.. ఇది కూడా పెద్ద వ్యాపారులకు చేసిండు. చిన్నవారికి సాయం చేయలేదు. రైతులకు మోదీ ఏం చేయలేదు. ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు బీజేపోళ్లు. రాష్ట్రానికి పనికి వచ్చే పనులు చేయరు. కానీ మతం పేరుమీద పిల్లల మెదడు ఖరాబ్ చేస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు.

**కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేస్తే బీజేపీకి లాభం...**

మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేస్తే బీజేపీకి లాభం అవుతుంది. రేవంత్ రెడ్డి ఎవరి కోసం పని చేస్తున్నాడో అర్థం కావడం లేదు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలోకి ఫస్ట్ జంప్ అయ్యేది రేవంత్ రెడ్డినే. ఎందుకంటే ఆయన లెక్క ఆయనకు ఉన్నది. ఆయన రాజకీయ జీవితం చూస్తే మొదట బీజేపీ, టీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్‌లో చేరారు. రేపు మాతృసంస్థ బీజేపీలోకి మళ్లీ పోతాడు. ఈ విషయాన్ని పదిహేను సార్లు అన్నాను.. ఒక్కసారి కూడా రేవంత్ రెడ్డి ఖండించలేదు అని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆరేస్ పార్టీ అధ్యక్షుడు ఏమ్మెల్సీ శంబీపూర్ రాజు, మేడ్చల్ నియోజకవర్గం బీఆరెస్ పార్టీ ఇంచార్జ మహేందర్ రెడ్డి, మున్సిపల్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఎంపీపీ, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు,ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.



# లోక్ సభ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి...** మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావు ఈయకుండా సమర్థవంతంగా పని నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్ లెట్స్ను క్షుణ్ణంగా చదివి పోలింగ్ విధానాన్ని తెలుసుకోవాలని, ఇంకా ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే మాస్టర్ ట్రైనర్లను సంప్రదించి అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎన్నికలు సజావుగా జరిగేలా సంసిద్ధం కావాలని తెలిపారు. గత అసెంబ్లీలో పనిచేసిన అనుభవంతో పార్లమెంటు ఎన్నికల్లో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ, మాస్టర్ ట్రైనర్లు రామ్ రెడ్డి, వీరకాంతం తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల సమక్షంలో బీజేపీలో చేరికలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 2) :
మేడ్చల్ మండలంలోని మైసమ్మ గూడ, బాసిరేగడి, సాకేత్ వెంచర్, గౌడవెల్లి, గిర్మాపూర్, బండమాదారం, శ్రీరంగవరం, డబిల్ పూర్ మరియు కోనాయిపల్లి గ్రామాలలోని సుమారు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీజేపీ పార్టీలో చేరారు. వీరికి బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి మాజీ మంత్రి ఈటల రాజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు చెందిన దాదాపు 500 మంది కార్యకర్తలు నాయకులు బీజేపీలో చేరడం హర్షనీయమన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఎంపీగా తాను గెలిస్తే కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అనంతరం ఈటల రాజేందర్ అన్ని గ్రామాలలో ప్రముఖ వ్యక్తులను, కుల సంఘాల నాయకులను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పి. విక్రమ్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, వీరన్నగారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎనుగు సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు నారెడ్డి నందారెడ్డి, ఎన్.నర్సింహా రెడ్డి, బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, బీజేపీ మేడ్చల్ మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేందర్ రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు ఉషిగారి శ్రీనివాస్, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండం ఆంజనేయులు, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు హంసరాణి కృష్ణగౌడ్, అమరం సరస్వతి మోహన్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ లావణ్యహన్మంతు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోచయ్య ముదిరాజ్, జిన్నారం క్రిష్ణ, మొలుగు రవిచంద్ర, దాది రమేష్ మరియు ప్రవీణ్ కుమార్, మురళీ మోహన్, దాది హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.



### అంబేద్కర్ జయంతి నిర్వహణకు

# నిధులు అందించాలి

● అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ఏప్రిల్, 02): అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా నిర్వహించే వేడుకలకు, మండల అంబేద్కర్ సంఘాలకు, గ్రామాలకు అధికారికంగా నిధులు మంజూరు చేయాలని మేడ్చల్ జిల్లా అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ కోరారు. మంగళవారం ఈ మేరకు ఆయన జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... జిల్లాలో గ్రామ గ్రామాన అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించేందుకు సిద్ధమౌతున్నారని, ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున అధికారికంగా నిధులు అందిస్తే ఉత్సవాలు మరింతగా గొప్పగా నిర్వహించే అవకాశం ఉందన్నారు. ఇందులో, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బక్కని కుమార్, సంయుక్త కార్యదర్శులు సంతోష్, నవీన్‌లు పాల్గొన్నారు.

## శ్రీ వారిని దర్శించుకున్న...
# తెలంగాణ రాజకీయ ప్రముఖులు

● పట్నం కుటుంబ సభ్యులు – మైనంపల్లి కుటుంబ సభ్యులు



స్వామివారి సన్నిధిలో పట్నం, మైనంపల్లి ఫ్యామిలీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):
శ్రీ వెంకటేశ్వర స్వామి వారినిమంగళవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో తెలంగాణ రాజకీయ పలువురుప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలోతెలంగాణ ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యేమైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత తదితరులు కలిసి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనం అనంతరం వీరికి ఆలయ రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా,ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ...రెండుతెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథం లో ముందుకువెళ్లాలి. మైనంపల్లి రోహిత్ మెదక్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.అలాగే సునీత మహేందర్ రెడ్డి మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.మా చెల్లెలిని సైతం ప్రజలు ఆదరించి,గెలిపించాలని శ్రీవారిని ప్రార్థించామన్నారు.

## పార్టీ క్యాడర్లో ధైర్యం నింపాలి : దయానంద్ యాదవ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 2): పార్టీలో రోజురోజుకు జరుగుతున్న పరిణామాల దృష్ట్యా పార్టీ క్యాడర్లో ధైర్యం నింపాలని బిఆర్ఎస్ నేత దయానంద్ యాదవ్ కోరారు. మేడ్చల్ జిల్లా అలియాబాద్ ఎక్స్ రోడ్‌లో సీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంటు స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్టీలో ఎవరు ఉంటున్నారు ఎవరు వెళ్తురో అర్థం కాని పరిస్థితి నెలకొందని దీనివలన పార్టీ క్యాడర్ అయోమయానికి గురవుతుందని తెలిపారు. పార్టీ పదవులు అనుభవించి, గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పుడు పార్టీని విడిచి వెళ్లడం శోచనీయమన్నారు. అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని, అలాంటి వారి పట్ల పార్టీ అధిష్టానం కూడా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఇకనైనా ఎవరు పార్టీ మారకుండా ఉండేలా, పార్టీ క్యాడర్‌కు మనో ధైర్యం కల్పించాలని కోరారు. ఉద్యమకారులకు పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరారు.

# బీఆర్ఎస్ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే సబితారెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 02): కందుకూరు మండలంలోని ఇటీవల వివిధ కారణాలతో మరణించిన బీఆర్ఎస్ నాయకులు కుటుంబాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పరామర్శించారు. మంగళవారం మండలంలోని గఫూర్‌నగర్‌లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొట్టి ఆనంద్ తల్లి పొట్టి మైసమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివ్వాళ్ళించారు. ముచ్చర్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు దేరంగుల మోహన్ మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితారెడ్డి మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాయిరెడ్డిగూడలో కొంగల రాములు కుటుంబాన్ని, ముచ్చర్ల వీరాచారి కుటుంబాన్ని సబితారెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, సీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు రాములు, సురేష్, ఇందిరదేవేందర్, నాయకులు లక్ష్మీ నర్సింహారెడ్డి, సామ మహేందర్ రెడ్డి, మండల కృష్ణ, జంగయ్య, బర్కం వెంకటేష్, తాళ్ళ కార్తిక్, దీక్షిత్‌రెడ్డి, పారిజాతం, బండ నర్సింహ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చింతుల్లలో లిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



- 150 మందికి వైద్య పరీక్షలు
- ఉచితంగా మందుల పంపిణీ
- ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన
- పేద ప్రజలకు సేవ చేయడమే ఉచిత శిబిరాలు

యాచారం మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): మండల పరిధిలో చింతుల్ల లో డివైఎఫ్ఐ. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం లిమ్స్ ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు . మస్కు రూపేందర్. మస్క్ భగత్. మరియు ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు. సామర్తి వంశీ. వికాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుండి అప్రూప స్పందన లభించినట్లు తెలిపారు. ఆసుపత్రి డాక్టర్ ఎంటి విశ్వనాథ్ డాక్టర్ లోకేష్ వైద్య బృఎందంతో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రత్యేకంగా గుండె పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. వైద్యులు రోగులకు సలహాలు సూచనలు చేశారు. వేసవి కాలంలో ఆరోగ్యంగా ఉండడానికి తాగునీరు. రోజుకు ఐదు లీటర్ల చొప్పున తాగాలి. విటమిన్ పదార్థాలు తినాలని సూచనలు ఇచ్చారు. వైద్యులకు ప్రజాసంఘాల నేతలు శాలువాతో సన్మానించారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎం జె వినోద్ కుమార్. గ్రామ శాఖ కార్యదర్శి గోపిక శ్రీనివాస్. నాయకులు మస్క్ విజయ్ కుమార్. నాగని బుగ్గ రాములు. కాంటే కార్ వినోద్ కుమార్. రవీందర్. గోపాల్. యాదగిరి. అనిల్. వంశీ. చింటూ. రాకేష్. పరశురాం. రోహిత్. అజీత్ తదితరులు పాల్గొన్నారు.

# దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

## గౌడ సంఘం మండల అధ్యక్షులు పాండుగౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02): ఎక్కడైతే అన్యాయం దోపిడి, పీడన ఉంటుందో అక్కడే ఉద్యమం నుండి పుట్టిన ప్రజావీరుడుగా ప్రజలచే ఆరాధించే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘం మండల అధ్యక్షుడు ఆనేగౌని పాండుగౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ 314 వ వర్ధంతిని పురస్కరించుకుని మంళవారం కందుకూరు మండల కేంద్రంలో మండల గౌడ సోదరులు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పాపన్నగౌడ్ మొఘలుల పాలనకు సమాంతరంగా స్వయం పాలన చేసి బహుజన హిందూ కులాల గౌడ మహావీరునిగా చరిత్ర సృష్టించారన్నారు. వరంగల్లు జిల్లా జనగామ తాలూకా కిలాసాపూర్ గ్రామంలో గౌడ కులంలో పుట్టిన పాపన్నగౌడ్ కల్లు గీసే వృత్తి చేసి చేసేవాడని గుర్తు చేశారు. పాపన్న తల్లి గీత వృత్తి చేసుకుని బ్రతకమని కోరిన, ఆయన అమాయక గీత కార్మికులను, సబ్బండ ప్రజలను దోచుక తింటున్న విదేశీ పాలక వర్గాల మీద అగ్రహంతో ఉండేవారన్నారు. గౌడ కులంలో పుట్టిన సాధారణ వ్యక్తి రాజ్యాధికార కాంక్ష అతన్ని ఇంత మహోన్నత శక్తి మార్చగలిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఈత తాటి వనాలకు పెంచడానికి భూమి కేటాయించాలని, గౌడ యువతియువకులు పాపన్న అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు రమేష్ గౌడ్, బాల్‌రాజ్ గౌడ్, దేవేందర్ గౌడ్,రవిందర్ గౌడ్, యుగందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీరాములు గౌడ్, యాదగిరి గౌడ్, వెంకయ్య గౌడ్, జంగయ్య గౌడ్, సుధాకర్ గౌడ్,మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

# నీటి ఎద్దడికి చర్యలు తీసుకుంటాం : చైర్మన్ కాంటేకార్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02)

తుక్కుగూడ మున్సిపాలిటీలో మంచి నీటీ సమస్యలు లేకుండా చేస్తామని చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీలోని రెండవ వార్డులో లక్ష రూపాయాలతో మంచి నీటి పైపులైను పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని నీటి సమస్యలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో అంబోజీ శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావంతోనే గ్రామాలు సుభిక్షం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02) భక్తి భావం, ఆలయాల అభివృాఎద్ధి తోనే గ్రామాల సుభిక్షంగా ఉంటాయని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చెప్పారు. మంగళవారం ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలోని కంఠమహేశ్వర ఆలయంలో నిర్వహించిన విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలలో ఆయన పాల్గొని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ భక్తి మార్గంతోనే ముక్తి, మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం ఆలయాఅభివృాఎద్ధికి పదివేల రూపాయల సహాయాన్ని నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమాలలో ఎంపీటీసీ కుమార్. లాలయ్య గౌడ్. నాయకులు, ఆలయ అభివృాఎద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 02): వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లైఫ్ హెల్త్ డయాగ్నస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రియాని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్ళగూడెం శ్రీనివాసరెడ్డి, గౌరవ శ్రీనివాస్, గట్టు బాలకృష్ణ, నిర్వాహకులు మహేష్ రెడ్డి, ఆనంద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02) : తుక్కుగూడ రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో ఈ నెల 6 వ తేదీన సాయంత్రం 5 గంటలకు తెలంగాణ జనజాతర బహిరంగ సభ నేపథ్యంలో సభ ప్రాంగణాన్ని పరిశీలించేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్రమంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర సలహదారులు వేం నరేందర్, తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మేన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్యాతం అశోక్ యాదవ్, కే.వినోద్, మాజీ ఎంపీటీసీ సాయి ముదిరాజ్, గాంధీ తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# ఉపాధి పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

● వ్యవసాయ కార్మిక సంఘం
మండల అధ్యక్షులు హెచ్.సత్తయ్య డిమాండ్



దోమ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02)ః దోమ మండలపరిధిలోని తిమ్మాయపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కూలీల సమస్యలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల బృందం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల సిహెచ్.సత్తయ్య మాట్లాడుతూ... తిమ్మాయిపల్లి గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గత 10 వారాల నుండి ఉపాధి పనులు చేస్తున్న కూలి డబ్బులు మాత్రం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది వారాల నుంచి డబ్బులు రాకుంటే కూలీలు ఎట్లా బతుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర,ప్రభుత్వలేమో రోజు కూలి 300 రూపాయలని ప్రకటిస్తుంది. మరో వైపు కూలీలకు మాత్రం రోజుకు120 నుండి 150 రూపాయల ఉపాధి కూలీ మాత్రమే రావడం దుర్మార్గమన్నారు. కొలతల పేరుతో కూలీల కడుపు కొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉపాధి హామీ పథకంలో ఏ రాష్ట్రంలో లేని కొలతలు తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు పెట్టారు అని ప్రశ్నించారు. కేరళ రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు ఉపాధి కూలీ 600 రూపాయలు ఇస్తుంటే, తెలంగాణలో మాత్రం 120 నుంచి 150రూపాయలు వరకు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వము మాత్రం నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, అందులో భాగమే ఈ ఉపాధి హామీ పథకంలో కొలతల పేరుతో కూలీలలో వేధిస్తున్నారని అన్నారు. ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలన్నారు. కూలీలకు కొత్త గడ్డపారలు,గంపలు ఇవ్వాలని, పనిప్రదేశంలో త్రాగే నీళ్లు, నీడ సౌకర్యాలు వెంటనే కల్పించాలని డిమాడ్ చేశారు. మండల ఉపాధ్యక్షులు సిహెచ్ సత్తయ్య, శేఖర్, శ్రీనివాస్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తా

● బోడుప్పల్ నగర బీజేపీ ఐటి, సోషల్ మీడియా
కన్వీనర్‌గా ఘణపురం నవీన్ రెడ్డి నియామకం



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02)ః రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ఘణపురం నవీన్ రెడ్డి అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ భారతీయ జనతా పార్టీ ఐటి, సోషల్ మీడియా కన్వీనర్ గా బోడుప్పల్ మహాలక్ష్మి నగర్ కాలనీకి చెందిన ఘణపురం నవీన్ రెడ్డి నియామితులమయ్యారు. ఈ మేరకు బోడుప్పల్ బీజేపీ నగర అధ్యక్షులు గోనే శ్రీనివాస్ నియామకా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం అయన మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఈటెల రాజేందర్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం ఐటి, సోషల్ మీడియా కన్వీనర్ గౌతమ్ వలివేటి, మున్సిపల్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సత్యం, సీనియర్ నాయకులు కాంతరెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# పట్నంకే మల్కాజిగిరి పార్లమెంట్ స్వంతం

**మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వంగేటి పర్వత్ రెడ్డి**

కీసర,మేజర్ న్యూస్:దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానమైన మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండాను మరోసారి ఎగురవేస్తామని కీసర మండల కాంగ్రెస్ నాయకులు వంగేటి పర్వత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికలు రాజకీయాలు అనే అంశాలపై పర్వత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు ఎన్ని మారాయి అనుకుంటున్న ముఖ్యమంత్రి ఆనుముల రేవంత్ రెడ్డి సిటింగ్ స్థానంలో తిరిగి కాంగ్రెస్ జెండానే ఎగుర్తుందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జెడ్పి చైర్మన్‌గా అనుభవం కల్గిన నాయకురాలు మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి సతీమణి సునీతా రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మొదటిసారి మహిళకి



అవకాశం కల్పించిన్నారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థులు ఎవ్వరైనా కాంగ్రెస్ పార్టీ ముందు బలాదూర్ కావడం ఖాయమని అన్నారు. ఫైర్ బ్యాండ్, ప్రజల ఆరాధించే నాయకుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ఓ బలమైన శక్తిగా అవిష్కృత మైతుందని మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో సునీతా మహేంద ర్ రెడ్డి 5లక్షల మెజారిటీతో పార్టీ నాయకులం, కార్యకర్తలందరం కలసి గెలుపించుకుంటామని వంగేటి పర్వత్ రెడ్డి తెలియజేశారు.

# బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షునిగా చీదు వీరభద్రారెడ్డి నియామకం



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 2) :మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షునిగా చీదు వీరభద్రారెడ్డి నియమితులయ్యారు. మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా వీరభద్రారెడ్డి నియామక పత్రాన్ని అందుకున్నారు. గత 20 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీకి వీరభద్రారెడ్డి చేసిన సేవలను గుర్తించి ఈ పదవి అప్పగించారు. తనపై నమ్మకంతో మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్ష పదవి అప్పగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాకిచ్చిన ఈ బాధ్యతకు సరైన న్యాయం చేస్తూ, పార్టీ పటిష్టతకు మరింత అభి వృధి చెందేందుకు తన శ్రాయశక్తుల కృషిచేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో విష్ణుచారి పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో సమన్వయంతో పని చేద్దాం

● వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



**అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి.**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్02) : వికారాబాద్ జిల్లాకు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వచ్చిన వచ్చిన (ఐటిబిపి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఉన్నత అధికారులతో మంగళవారం ఎస్పీ కోటిరెడ్డి జిల్లాకు సంబంధించిన సున్నితమైన, అతిసున్నితమైన విషయాల గురించి వివరించారు. సమన్వయంతో పని చేసి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు సహకరించాల న్నారు. జిల్లాకు రెండు ఐటిబిపి కంపెనీలు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఐటిబిపి ఎస్పీ ఆడోల్లీ చార్స్, డిఎస్పి సందీప్ కాల్కల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి పాటుపడతా..

● తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా
● కార్య నిర్వాహక సభ్యులుగా గణేష్ నాయక్ నియామకం



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02)ః యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కార్య నిర్వాహక సభ్యులు గణేష్ నాయక్ అన్నారు.ప్రస్తుతం మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో కన్వీనర్ గా కొనసాగుతుండగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు ప్రతిపాదనలను ఆమోదిస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ మనోజ్ జైన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంధర్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదోన్నతికి సహకరించిన తెలంగాణ ఇంచార్జ్ కృష్ణ అలువార్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు శివాసేనారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 2): అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు బొంరాస్‌పేట్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపారు. మంగళవారం మండలంలోని లగచర్ల గ్రామ శివారులో ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని డ్రైవర్ శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యుత్ ఘూతానికి గురై ఆవు మృతి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02)ఃవిద్యుత్ ఘూతానికి గురై మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండలం పరిధిలోని బిందెంగడ్డ తండా అనుబంధ గ్రామమైన చింతలకుంట తండాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... చింతలకుంట తండాకు చెందిన రాములు తన ఆవు రోజు మాదిరిగానే మేత మేసుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘూతానికి గురై మృత్యువాత పడినట్లు తెలిపారు. సుమారు ఆవు విలువ 80వేల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకున్నాడు.

# అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

● పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02)ఃప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుం టామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళ వారం కుల్కచర్ల మండల కేంద్రం లోని అయ్యప్ప స్వామి ఆలయాని కి వెళ్లే ముఖద్వారం దగ్గర అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణదా రులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... నిర్మాణాలు చేపట్టేందు కు తప్పకుండా అనుమతులు తీసుకోవాలని చెప్పారు.

# బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి : కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02) : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని భారీ మెజారిటీని రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి సాధించాలని రాజేంద్రనగర్ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోభాగంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రోడ్‌షో, గడపగడపకు ఎన్నికల ప్రచారంను ఆరె మైసమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ పాలనలతోనే దేశం అభివృద్ధి చెందిందన్నారు. గత కాంగ్రెస్ హయాంలో దేశం అభివృద్ధిలో తిరోగమించిందని గుర్తు చేశారు. ఈ పదేళ్లల్లో దేశం అనేక రంగాల్లో అభివృద్ధ చెందిందని వివరించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లోనూ రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించేందుకు ప్రతి నాయకుడు చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ ప్రేమ్‌రాజ్, అంజన్‌కుమార్, ఎన్.మల్లారెడ్డి, కన్వీనర్ మల్లేష్ యాదవ్, మహాలింగం, బుక్క వేణుగోపాల్, వై.శ్రీధర్, కార్పొరేటర్ సంగీత, కొండె మహేష్ యాదవ్, మండల డివిజన్ ప్రెసిడెంట్‌లు జోగు రవి, కొమురయ్య, బూత్ కో ఆర్డినేటర్‌లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నుండి అయోధ్యకు తొలి విమానం ప్రారంభం





శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02) : జీఎమ్మార్ హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయం నుండి అయోధ్యకు కొత్త విమానం సర్వీసు స్పైస్‌జెట్ విమాన సర్వీసును ప్రారంబిస్తున్నట్లు జీఎమ్మార్ హైదరాబాద్ ఎర్పోర్టు లిమిటెడ్ (జీహెచ్‌ఐఎల్) సంస్థ ప్రకటించింది. ఈ సర్వీసును హైదరాబాద్ నుండి ఎస్‌జీ611 నెంబరు గల విమానం 10 : 45 గంటలకు బయలుదేరి 12 : 45 గంటలకు అయోధ్యకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఎస్‌జీ616 నెంబరుగల విమానం అయోధ్య నుండి 13 : 25 గంటలకు బయలుదేరి 15 : 25 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ నాన్‌స్టాప్ స్పైస్‌జెట్ మంగళ, గురు, శనివారాల్లో బయలుదేరుతుందని తెలిపారు. జీఎమ్మార్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎర్పోర్టు లిమిటెడ్ సీఈఓ శ్రీప్రదీప్ మాట్లాడుతు... అయోధ్యగరం సాంకృతిక పుణ్యక్షేత్రాలను దర్శించాలనుకునే ప్రయాణికులకు ఈ కొత్త సర్వీసు సేవలను ప్రవేశపెట్టామన్నారు. విమానయాన సంస్థతో కలిసి ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తూ... హైదరాబాద్ విమానాశ్రయం తమ మార్గాలను విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. పవిత్ర నగరంగా గుర్తింపు పొంది శ్రీరాముడి జన్మస్థలంగా పూజలందుకుంటున్న అయోధ్యకు మతపరమైన




చారిత్రక ప్రాముఖ్యత ఎంతోవుంది కావున అందరు ఈ సర్వీసులను సద్వినియోగం సేపుని ఆ శ్రీరాముని దర్శనం చేసుకోవాలని తెలిపిరు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత - కేసు నమోదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టివేసి కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు. కేసు గురించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఇర్విన్ గ్రామ శివారులో అనుమానాస్పదంగా గిరికొత్తపల్లి వైపు నుంచి వస్తున్న ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయగా ట్రాక్టర్ ట్రాలీ నిండా ఇసుక ఉన్నదని, వెంటనే ట్రాక్టర్ డ్రైవరు ఇర్విన్ గ్రామానికి చెందిన దామర్ల శ్రీకాంత్‌ను విచారించగా, ఇసుక తరలించడానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకపోవడంతో టిఎస్ 07 జెడి 8966 నంబర్ గల ట్రాక్టర్‌ను, ఇసుకతో ఉన్న ట్రాలీని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ ఉపేందర్ తెలిపారు.

## అన్నమో.. రామచంద్ర అని అలమటిస్తున్న మాతృదేవోభవ అనాథ అభాగ్యులు - దాతలు రేషన్ బియ్యమైన అందజేయండి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 02): నాదర్గుల్లోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో 125 మంది ఆకలితో తల్లడిల్లుతున్నారని, నిర్వాహకులు గట్ట గిరి దాతలను కనీసం రేషన్ బియ్యం అయినా అందజేయండి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్, మీర్పేట్ , బడంగ్పేట్ , నాదర్గుల్ పరిసర ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 125 మంది అనాథలకు అన్నం కొరకు కనీసం రేషన్ బియ్యం అయినా అందించి ఆదుకోవాలని మాతృదేవోభవ అనాథ ఆశ్రమ నిర్వాహకులు గట్టుగిరి కోరారు. గత కొంతకాలం నుండి అనాథాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న 125 మంది అనాథలకు దాతల సహకారం తక్కువ అవడంతో ఆశ్రమంలో బియ్యం కొరత ఏర్పడి రెండు పూటల మాత్రమే భోజనాన్ని అందిస్తున్నామని, ప్రతినెలా కొంతమంది రేషన్ బియ్యం తీసుకుంటారు, కొంతమంది తీసుకోరు మరి కొంతమంది బియ్యాన్ని అమ్ముకుంటారని బియ్యం తీసుకుంటే అవి ఎవరికి ఉపయోగం లేకుండా వాపస్ వెళ్ళిపోతాయని కావున దయచేసి రేషన్ బియ్యాన్ని తీసుకొని మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలోని 125 మంది అనాథలకు అందించినట్లయితే వారికి మూడు పూటలా భోజనం పెట్టిన వారం అవుతామనిఅన్నారు. ప్రతి ఒక్కరూ స్పందించి ఆశ్రమాన్ని సందర్శించి రేషన్ బియ్యాన్ని అందించి అనాథల ఆకలి తీర్చి శ్రీ శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు పొందగలరని మాధవసేవ అనే నేపథ్యంలో అనాథలకు అన్నం పెడితే పుణ్యం లభిస్తుందని అన్నారు.

# కష్టాల్లో ఉన్న రైతులను వెంటనే ఆదుకోవాలి

### మాజీ సర్పంచ్ జిల్లా శోభ రాములు డిమాండ్



యాచారం మేజర్ న్యూస్( ఏప్రిల్ 02); కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలను పక్కనపెట్టి తీవ్రంగా కరువుతో ఉన్న రైతులను వెంటనే ఆదుకోవాలని మాజీ సర్పంచ్ జిల్లా శోభ రాములు డిమాండ్ చేశారు. మంగళవారం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రైతులు వేసిన వరి పంట నీళ్లు లేక ఎండిపోయి.. బోర్లు వేసిన పడకపోవడంతో రైతులు అప్పులపాలై పోతుంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తునారు . కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు రైతుబంధు ఇచ్చేది.. పంట నష్టపోయిన రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేదన్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతుల కరువు వచ్చిన రైతులను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికీ పంట రుణమాఫీ ఇవ్వలేదు. రైతుబంధు ఇవ్వలేదు. రైతు బీమా ఇవ్వలేదు. సహకార బ్యాంకులలో కనీసం పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

# ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటా



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02) కల్వకుర్తి నియోజకవర్గం లో ఆపదలు, ఇబ్బందులలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటానని కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం ఆమనగల్లు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన బాధితుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉండి ఆదుకుంటానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వర్రప్రసాద్ రెడ్డి నాయకులు మంగ్లీ రాములు, శ్రీరాములు, మల్లేష్ నాయక్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ సర్వీసెస్ కానిస్టేబుల్‌గా ఎంపికైన సుధాకర్‌ను సన్మానించిన సీఐ, ఎస్సైలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 2 ) ఆమనగల్లు పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తుసోమవారం విడుదలైన పి టి ఓ ఫైర్ సర్వీసెస్ ఫలితాల్లో కానిస్టేబుల్ గా ఎంపికైన సుధాకర్ ను మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమనగల్లు సిఐ ప్రమోద్ కుమార్, ఎస్సై బలరాం నాయక్ పోలీసు సిబ్బంది సుధాకర్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫైర్ సర్వీసెస్ కానిస్టేబుల్ గా ఎంపికైన సుధాకర్ అక్కడి ప్రజలకు మంచి సేవలు అందించి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

# నేడు తుక్కుగూడలో 5కే రన్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 2): నేడు తుక్కుగూడ మున్సిపాలిటీలో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు కమీషనర్ వెంకట్‌రాంన్నారు.మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో పత్రిక ప్రకటనలో తెలపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తుక్కుగూడ కేంద్రంలోని ఉదయం 7 గంటలకు అయ్యప్ప దేవాలయం నుండి ఇమాంగూడ వరకు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా ఓటు హక్కు వినియోగించుకోనుటకు, పోలింగ్ శాతం పెంచుటకు 5కే రన్ నిర్వహిస్తున్నామని అన్నారు.

# మా నాన్న ఎన్నో నోములు నోచితే.. నేను పుట్టాను

- జాతీయ పార్టీలకు కేడర్ లేదు
- కాంగ్రెస్ పాలనను చూసి ప్రజలు ఛీత్కరించుకుంటున్నారు
- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి



షామిర్ పేట,మేజర్ న్యూస్(ఏప్రిల్,02): మా నాన్న ఎన్నో నోములు నోచితే.. నేను పుట్టాను అంటూ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంత అభిమానం, ఆదరణ లభించిందంటే.. ఇది నా అదృష్టం అని మల్లారెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మల్లారెడ్డి పాల్గొని ప్రసంగించారు. మిమ్మల్ని అందర్నీ చూస్తుంటే నాకు కడుపు నిండిపోయింది. మీ అందరికీ నా పాదాభివందనాలు. ఇది నా అదృష్టమన్నా.. మా నాన్న ఎన్నో నోములు నోచుకుంటే నేను పుట్టిన అన్నా.. మీరంతా(కార్యకర్తలను ఉద్దేశించి) నాకు దొరికారు అంటే మామూలు విషయం కాదన్నా.. ఇంత అభిమానం, ఆదరణ దొరికిందంటే మామూలు విషయం కాదన్నా.. ఎవరికీ దొరకని ఆదరణ మీ మల్లన్నకే దొరికింది. ఇది నా అదృష్టమని మల్లారెడ్డి తెలిపారు.

**జాతీయ పార్టీలకు ఒక లీడర్, కేడర్ లేదు..**

మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లో ఏం లేదు. దమ్ము, ధైర్యం ఉన్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమే. ఎన్నికల్లో గెలవాలని కసమీద ఉంది బీఆర్ఎస్ పార్టీ. జాతీయ పార్టీలకు ఒక లీడర్, కేడర్ లేదు. బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు. నువ్వు మా పార్టీలోకి రాకపోతే ఫంక్షన్ హాల్ కూలగొడుతామని ఓ ఎంపీపీని బెదిరించారు. ఇంకో చైర్మన్ వద్దకు వెళ్లి మెయిన్ రోడ్డుకు బిల్డింగ్ కట్టావు.. వస్తావా రావా అని బెదిరించారు. ఇలా భయపెట్టి, భయాందోళనకు గురి చేసి కాంగ్రెసోళ్లు బీఆర్ఎస్ నేతలను లాక్కెళ్తున్నారని మల్లారెడ్డి మండిపడ్డారు.

**ప్రజలు చీత్కరించుకుంటున్నారు..**

కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చాక మేడ్చల్‌లోనే ఒక వెయ్యి ఇండ్లు కూలగొట్టారు. జవహర్ నగర్‌లో 80 ఇండ్లు, ఫీర్జాదిగూడలో 150 ఇండ్లు, చీర్యాలలో 60 ఇండ్లు కూలగొట్టారు. కాంగ్రెసోళ్లు అరాచకాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ చర్యలను చూసి పేదోళ్లు బాధపడుతున్నారు. బీజేపీ, కాంగ్రెస్ మోసం చేశాయని ప్రజలు గ్రహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగు, తాగునీరు, కరెంట్ ఇవ్వలేదు. కేసీఆర్ రైతులకు కరెంట్, సాగునీరు ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులకు పరిపాలన ఎలా చేయాలో అర్థం కావడం లేదు. సాగునీరు ఉన్నా ఇవ్వలేకపోతున్నారు. కరెంట్ ఉన్న ఇవ్వలేకపోతున్నారు. అన్ని ఉన్నాగానీ అల్లుడి నోట్లో శని ఉన్నట్టు వాళ్లు ఏ పని చేయలేకపోతున్నారు. నాలుగు నెలల్లోనే ప్రజలు చీత్కరించుకుంటున్నారు అని మల్లారెడ్డి తెలిపారు.

# దేశంలో మళ్లీ నరేంద్ర మోదీయే ప్రధాని

- తాండూరు మండలంలో ప్రజా అశీర్వాదయాత్ర
- మాజీ ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి



యాత్రలో మాట్లాడుతున్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

తాండూరు రూరల్ మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02)ః పార్టీ మారి కేవలం పదవుల కోసం ఆ శపడిన రంజిత్ రెడ్డి ఈ ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చె ప్పాలని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కరనో కట్, చంద్రవచ, మల్కాపూర్, కోటబాసుపల్లి, ఐనెల్లి, జినుగుర్తి, గౌతపూర్, చెంగ గోల్ గ్రామాల్లో ప్రజా అశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కోండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు ఇచ్చిన ఘనత ప్రధాని మోదీకే దక్కిందన్నారు. దేశం సురక్షితంగా ఉండాలంటే బీజేపీనే గెలిపించాలన్నారు. తన యాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో తనను గెలిపించడం ద్వారా నరేంద్ర మోదీని ప్రధానిని చేసేందుకు ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. అందుతున్న సర్వే ఫలితాల ప్రకారం భారీ మెజార్టీలో చేవెళ్ల లోక్ సభపై బీజేపీ జెండా ఎగురనుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. మరో కసారి నరేం ద్రమోదీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎంపీగా ఉన్న రంజిత్ రెడ్డి దేవుని భూములను కబ్జా చేశారని ఆరోపించారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారిన రంజిత్ రెడ్డిని ఓడించి తగినబుద్ధి చెప్పాలని కోరారు.

**డీసీసీబీ మాజీ చైర్మన్తో భేటి....**

తాండూరు మండలం కోటబాసుపల్లి గ్రామానికి చెంది న మాజీ డీసీసీబీ చైర్మన్ సిరిగిరిపేట్ సాయిరెడ్డిని కోండా విశ్వే శ్వర్రెడ్డి కలిసారు. మంగళవారం కోటబాసుపల్లిలోని సా యిరెడ్డి ఇంటికి విశ్వేశ్వర్ రెడ్డి వేళ్లి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇద్దరి మధ్య కొద్దిసేపు రాజకీయ విష యాలు చర్చించుకు న్నారు. సాయిరెడ్డి కోడుకు వీరేం ధర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కొనసాగగా... చిన్న కోడలు స్వరూప వైస్ ఎంపీపీగా కొనసాగు తోంది. పెద్ద మనిషి సాయిరెడ్డి ఆశీస్సులతో ఎంపీగా గెలుస్తానని విశ్వేశ్వర్రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఉప్పరి రమేష్ కుమార్,గాజుల శాంత్ కుమార్, మండల అధ్యక్షులు ప్రభుశంకర్, నాయకులు బొప్పి శ్రీహరి, సంజీవరెడ్డి, అంతారం లలిత, విజయ్ కుమార్, బంటార్వం భద్రే శ్వర్,శేఖాపూరం ఆంజనే యులు, సూర్యకాంత్, చిరంజీవి ,శ్రీకాంత్, మల్లిఖార్జున్, రవి, ప్రవీణ్‌లు ఉన్నారు.



# ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరించాలి

- తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌరి సతీష్
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేత

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్02): రాష్ట్రంలోని ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల సమస్యలన్నింటినీ మేనిఫెస్టో కమిటీ తో చర్చించి ప్రభుత్వ పరంగా పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఐటి పరిశ్ర మల శాఖ మంత్రి, జాతీయ మానిఫెస్టో కమిటీ చైర్మెన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గాంధీభవన్‌లోని మీటింగ్ హాల్‌లో రాష్ట్ర తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌరి సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన టిపిజెఎంఎ, టిపిడిఎంఎ ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిపిసిసి మేధావుల ఫోరం చైర్మెన్ శ్యామొహన్, మాజీ ఎమ్మెల్సీ కమలాకర్, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రియాజ్, ప్రొఫెసర్ జానయ్య,తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో జూనియర్ కళాశాలల సమస్యలను రాష్ట్ర టిపిజెఎంఎ అధ్యక్షులు గౌరి సతీష్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర టిపిడిఎంఎ అధ్యక్షుడు బాలాక్రిష్ణా రెడ్డిలు



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు.

సవివరంగా వివరించారు. అనంతరం సమస్యలను మంత్రి శ్రీధర్ బాబుకు నివేదించారు. విద్యారంగం గత తొమ్మిది సంవత్సరాలుగా ఎలాంటి సమీక్షలు లేకుండా విస్మరించబడిందని, ప్రజాపాలనను అందిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం మీ సమస్యలన్నింటినీ కూలంకషంగా పరిశీలించి, మీ అందరి భాగస్వామ్యంతో సమీక్షించి పరిష్కరించేందుకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ సమావేశం లో టిపిజెఎంఎ రాష్ట్ర కోశాధికారి పార్థసారథి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఏయూలో త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీస్‌పై

# ఒకరోజు వర్క్ షాప్



ఘట్కేసర్, పేజర్ న్యూస్(ఏప్రిల్, 02):ఘట్కేసర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ - డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ క్లబ్ ఆధ్వర్యంలో త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీస్ పై ఒకరోజు వర్క్ షాప్ జరిగింది. ఇందులో త్రీడీప్రింటింగ్ యొక్క ప్రయోజనాలు మరియు వాటి అప్లికేషన్లపై వివరించారు. విద్యార్థులు కొత్త డిజైన్ మోడల్స్ ను తయారు చేసి ప్రింట్ చేశారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగ అధిపతి ప్రొ.కె శ్రీనివాస చలపతి, అధ్యాపకులు డా. ఎస్. జషు కుమార్, కె.శ్రీనివాసులు, కె.శ్రవణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థిని పూజిత మృతి పట్ల ప్రిన్సిపల్ అప్పారావు విచారం



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 02):ఘట్కేసర్ మున్సిపాలిటీ విజ్ఞాన్ మహిళా కళాశాల విద్యార్థిని మృతి పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పారావు నాయుడు విచారం వ్యక్తం చేశారు. కళాశాలలో సిఎస్ఈ మూడవ సంవత్సరం చదువుతున్న అమరబాధ పూజిత జ్వరంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. విద్యార్థిని మృతి పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పారావు నాయుడు సంతాపం వ్యక్తం చేస్తూ కళాశాల ఆవరణలో విద్యార్థిని చిత్రపటానికి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రిన్సిపల్ తో పాటుగా సిఎస్ఈ హెచ్ఓడి పరిమళ, విద్యార్థినిలు పూజిత చిత్రపటానికి నివాళులు అర్పించారు.

# సిఐటియు నాయకులు నరసింహ ఔదార్యం




ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 02):తన పుట్టినరోజు పురస్కరించుకొని ఓల్డ్ ఏజ్ హెూంకు నిత్యవసర సరుకులు అందించి నరసింహ ఔదార్యాన్ని చాటుకున్నాడు. మండలంలోని చౌదరిగుడాకు చెందిన మేడ్చల్ జిల్లా సిఐటియు నాయకులు నరసింహ తన పుట్టినరోజు సందర్భంగా రేణుక ఎల్లమ్మ కాలనీలోని ఓల్డ్ ఏజ్ హెూమ్‌కు బియ్యం, నిత్యవసర సరుకులను అందించారు.

# డిహైడ్రేషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

● వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వైద్య అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్02): డీహైడ్రేషన్ (నిర్జలీకరణ)ను నివారించడానికి తగు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి వైద్య అధికారులకు సూచించారు.రామయ్య గూడ (అనంతగిరి పల్లి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అవుట్ పేషంట్, సిబ్బంది హాజరు పట్టిక రిజిస్టర్లు, ఔషధ నిలువ గదిని కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో ప్రసవాలకు సంబంధించి ఇడిడి (ఎక్స్ పెక్టెడ్ డేటా ఆఫ్ డెలివరీ) బోర్డులో నమోదు చేసిన గర్భిణీల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, వేసవి కాలంను దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో కనీస అవసరాలు తీర్చే దిశగా మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎప్పటికీ నిల్వ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఆశ వర్కర్ , క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది దగ్గర కూడా వందకు తగ్గకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు సూచించారు. వేసవిలో తగిన మోతాదులో నీరు తీసుకోకపోవడం వల్ల డిహైడ్రేషన్ గురవుతారనే విషయాన్ని ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మనం త్రాగే నీరు కంటే ఎక్కువ నీటిని మన శరీరం నుండి కోల్పోయినప్పుడు డిహైడ్రేషన్ గురవుతామనే విషయాన్ని తెలియజేయాలని, డీహైడ్రేషన్ యొక్క సాధారణ సంకేతాలు, లక్షణాలకు సంబంధించి అదేవిధంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై కూడా ప్రజలకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. డిహైడ్రేషన్ గురైన వ్యక్తులకు సత్వర వైద్య సేవలు అందించేందుకు కావలసిన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వన్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ సృజన, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## ప్రజల ఆశీర్వాదంతో....

# బీజేపీ అత్యధిక స్థానాలలో గెలుపొందనుంది

● నేను కూడా అధిక మెజారిటీ ని సాధిస్తాను
● చేవెళ్ల బీజేపీ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడి



మీడియాతో చిట్ చాట్ చేస్తున్న మాజీ ఎంపీ కొండా.

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న ఎంపీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలలో గెలుపొందనున్నట్లు చేవెళ్ల పార్లమెంట్ మాజీ ఎంపీ, ప్రస్తుత బీజేపీ పార్టీ అభ్యర్థి ఐన కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుండి తాను కూడా అత్యధిక మెజారిటీని సాదించబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని దుర్గ గ్రాండ్ హోటల్‌లో మంగళవారం సాయంత్రం మీడియా మిత్రులతో చిట్ చాట్‌గా ముచ్చటించారు. అన్ని వర్గాల ప్రజల్లో బీజేపీ పార్టీకి మంచి ఆదరణ ఉన్నదని ఆయన అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ అమలు జరుపుతున్న అనేక సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరూ ఆకర్షితులు అవుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత,మహిళలు బీజేపీ పట్ల ఎంతో అభిమానం చూపిస్తున్నారని ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలను సాధించడం ఖాయం అని ఆయన అన్నారు. మోసపురితమైన కాంగ్రెస్ పార్టీ మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని, మ్యూనిగిపోతున్న బీఆర్ఎస్ పార్టీని ఎవరు పట్టించుకోరని ఆయన అన్నారు. తాను గతంలో ఎంపీ గా ఉన్నప్పుడు చేవెళ్ల నియోజకవర్గం పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు,పెద్ద పెద్ద పనులు సాదించనని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తాను గెలుపొందగానే ప్రత్యేకంగా సాధ్యమయ్యే వాటిపైనే దృష్టి పెట్టి సాధిస్తానని ఆయన పేర్కొన్నారు. టమాటా పండించే రైతుల కోసం కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు కోసం కృషి చేసి సాధిస్తానని ఆయన అన్నారు. తాండూరు ప్రాంతంలో పేరుకుపోయి ఉన్న అనేక సమస్యలను సాధించడం తోపాటు పారిశ్రామిక వార్డ ఏర్పాటును పూర్తి స్థతిలోకి తెస్తానని ఆయన తెలిపారు. రైల్వే విషయంలో కూడా ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ప్రాంతంలో స్పెషల్ ట్రైన్ లు నడిచే విదంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తన గెలుపు కోసం ఇతర పార్టీలకు చెందిన వారు కూడా మొగ్గుచూపుతున్నారు అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీల్లో ఉన్న రంజిత్ రెడ్డిని ఎవరు గుర్తు పట్టరని, ఆయన ఎంపీగా ఉన్నా ఏ గ్రామాన్ని కూడా సందర్శించలేదని ఆయన ఘాటుగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందాలంటే బీజేపీ కి ఓటు వేసి ప్రధానమంత్రిగా ముచ్చటగా మూడోసారి మోడీని చూడాలని అందరి దృష్టి ఉన్నదని ఆయన అన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

## చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కటకటాల పాలే.... సీఐ పవన్ కుమార్ రెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్... గంజాయి చాక్లెట్లు గంజాయి ప్యాకెట్లు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తోల్కట్ట రెవెన్యూ లో గల సర్వేనెంబర్ 124 లో తోల్కట్ట గ్రామస్థుడైన చన్వెల్లి రామచందర్ వ్యవసాయ పొలంలో గల రేకుల షెడ్డు ను రెంటుకు తీసుకున్న ఇద్దరు వ్యక్తులు గంజాయి ప్యాకెట్లు చాక్లెట్లు కొంత కాలంగా విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం తెలుసుకున్న మొయినాబాద్ పోలీసులు ఎస్ఓటి పోలీసులు సంయుక్తంగా సోమవారం రాత్ర 9 గంటల సమయంలో గంజాయి విక్రయిస్తుండగా రెడ్ హ్యాండ్ గా ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు వారి వద్ద నుండి ఒక కిలో గంజాయి ప్యాకెట్ గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు ఇద్దరు వ్యక్తులు 1. సౌరబ్ కుమార్ యాదవ్2. ముస్తాబ్ అలీ ఖాన్(25) వీరు బీహార్ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు వీరు ఒక సంవత్సరం క్రితం తోల్కట్ట గ్రామములో రెంటు కుంటూ అదే గ్రామానికి చెందిన మాణిక్యం అనే వ్యక్తి వెల్డింగ్ షాప్‌లో పనిచేస్తూ ఇలాంటి కార్యకర్తలకు పాల్పడుతున్నారని తెలిపారు ఇద్దరు వ్యక్తులను అదువులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు పో లీ సు ు ల ు తెలిపారు




# 13న చేవెళ్లలో బీఆర్ఎస్ బహిరంగ సభ

– సభ స్థలాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 2) ః లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 13న చేవెళ్లలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి తెలిపారు. పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీ సురభివాణిదేవి, మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులతో కలిసి చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఫరా కళాశాల మైదానాన్ని ఆమె పరిశీలించారు. బహిరంగ సభను ఇదే మైదానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... బహిరంగ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. సంక్షేమ పథకాలతో కేసీఆర్ ప్రజలను కాపాడుకుంటే.... కాంగ్రెస్ 110 రోజుల పాలనలో ప్రజలకు కష్టాలు కన్నీళ్లే మిగిల్చిందన్నారు. ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలతో మేలుపొందిన లబ్దిదారులందరూ బహిరంగ సభకు తరలివచ్చి కేసీఆర్‌ను ఆశీర్వదించి విజయవంతం చేయాలన్నారు. వారితో పాటు యువనాయకులు కార్తీక్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, కొంపల్లి అనంత్‌రెడ్డి, పెద్దోళ్ల ప్రభాకర్, శివప్రసాద్, నరహరిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశంగుప్తా, మాణిక్యరెడ్డి, శ్రీకాంత్‌ముదిరాజ్, జహంగీర్ తదితరులు ఉన్నారు.

## పవిత్రమైన రంజాన్ మాసం

# పేద ప్రజల్లో స్ఫూర్తిని కలిగించాలి

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (ఏప్రిల్ 2): పవిత్రమైన రంజాన్ మాసం పేద ప్రజల్లో స్ఫూర్తిని కలిగించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆకాంక్షించారు.మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కో–ఆప్షన్ సభ్యులు అహ్మద్ సుజత్ అలీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ముస్లిం పెద్దలు, నాయకులతో కలిసి రంగారెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాంతి, సామరస్యం, కరుణ పెంపొందాలని పిలుపునిచ్చారు. ముస్లింలు నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, నాయకులు కుంట గోపాల్ రెడ్డి, వుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, కొత్తకుర్మ కుమార్, గుండా ధన్ రాజ్, మేతరి దర్శన్, ఫైజల్, గుండా నర్సింహ్మా, కొల్లూరు నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బహుజన విప్లవ చక్రవర్తి

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



మేడిపల్లి మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 02): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి వేడుకలను మేడిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి హాజరై సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ... తెలంగాణ తొలి రాజు.. బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు,మొగులాయి దౌర్జన్యాలను ఎదురించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన బహుజన విప్లవ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.ఆ మహనీయుడు బహుజన హృదయ విజేత అని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు బాలకృష్ణ గౌడ్, కిరణ్ గౌడ్,వాణి గౌడ్, అంజిగౌడ్, శ్రీకాంత్ గౌడ్, సుధాకర్ గౌడ్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక

- గౌడ సంఘం మండల అధ్యక్షుడు మలే కృష్ణయ్య గౌడ్
- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న గౌడ సంఘ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02)ః కుల్కచర్ల మండల కేంద్రంలో మండల గౌడ సంఘం మండల అధ్యక్షుడు మాలే కృష్ణయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 16వ శతాబ్దం నాటి బాహుబలి విప్లవ యోధుడు సర్దార్ పాపన్న గౌడ్ అని అన్నారు. 400 ఏళ్లు దాటినా ఆయన పేరు తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని అన్నారు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని పాపన్న ఆశయాలు కొనసాగిస్తూ గౌడ కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మైపాల్, గౌడ సంఘ నాయకులు శివకుమార్ గౌడ్, విజయ్ గౌడ్, రజక సంఘం నాయకులు వెంకటేష్, దళిత సంఘాల నాయకులు వెంకట్రాములు, గౌడ సంఘ నాయకులు జోగు రామచంద్రయ్య గౌడ్, రాములు, లింగంగారి రాములు, బైరం భీమయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులపై అసహనం వ్యక్తం చేసిన డిఎల్‌పిఓ శంకర్ నాయక్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 02)ః తాండూరు మండలం గౌతాపూర్ గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీలోని మురికి కాలువలు, కుప్పలు ఉండడం గమనించి పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించడం లేదని డి ఎల్ పి ఓ శంకర్ నాయక్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం గౌతపూర్ లో ని వార్డులలో కార్మికుల పారిశుద్ధ్య పనులను ఎంపీ ఓ రతన్ సింగ్ పంచాయతీ కార్యదర్శి ప్రక్రోజితోక్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆయా వార్డులలో కాలువలలో మురికి నీరు నిల్వ ఉండటం, చెత్త కుప్పలు పేరుకుపోయిన స్థితిని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు.పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న పనులను సక్రమంగా పర్యవేక్షిస్తే ఇలాంటి సమస్యలు ఎదురుకాని పేర్కొన్నారు ముఖ్యంగా ఎస్సీ కాలనీలోని వార్డ్ నెంబర్ 9 లోని మురుగు కాలువలు నీటితో నిండి ఉండడం చూసి అసహనం వ్యక్తం చేశారు ఎవరైతే కాంట్రాక్టు చేశారు వారిపై క్యూరింగ్ అధికారులకు చేయిస్తామని పేర్కొన్నారు. పంచాయతీ ఏఈ,డి ఈ, ఎ రకంగా బిల్లులు చేశారో వారికే తెలియాలని గుర్తు చేశారు గ్రామాలలో మురుగు కాలువలు నిర్మిస్తున్న సమయంలో పంచాయత్ రాజ్ ఏఈ పరిశీలించిన తర్వాతనే బిల్లులు చేయాలని పేర్కొన్నారు.



# బీజేపీ మాకు పోటీ: కేటీఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 2) : మల్కాజ్గిరి పార్లమెంటు స్థానానికి జరిగే ఎన్నికల్లో బీజేపీతోనే మాకు పోటీ ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితం కానుందని జోస్యం చెప్పారు. మేడ్చల్ జిల్లా అలియాబాద్ ఎక్స్ రోడ్ లోని సీఎంఆర్ కన్వెన్షన్ హాల్లో మల్కాజ్గిరి పార్లమెంటు విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు, పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాలనపై ఫైర్ అయ్యారు. మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలు అని చెప్పుకునే రీతిలో రేవంత్ పాలన ఉందని ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్ లతో పొందిన ఉద్యోగాలను సైతం మేమే ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటున్నాడని ఘాటుగా విమర్శించారు. రేవంత్ రెడ్డి మాట్లాడే భాష సక్రమంగా లేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం మాకు ఏమాత్రం లేదని, రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చడానికి నల్లగొండ ఖమ్మం నేతల చాలని ఎద్దేవా చేశారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని గొప్పలు చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాలుగు నెలలు గడుస్తున్న రైతుల రుణమాఫీ మాటే ఎత్తడం లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ.16 వేల రుణమాఫీ చేశామని, కరోనా సమయంలో సైతం రూ.14.5 కోట్ల రుణాలను మాఫీ చేశామని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారనున్నాయని, ఈ నేపథ్యంలో బీజేపీలోకి ఫస్ట్ జంపు జలాని అయ్యే వ్యక్తి రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. బీజేపీ మత రాజకీయాలకు పాల్పడుతుందని మతం పేరు మీద రాజకీయం చేయడం శోచనీయమన్నారు. మేడ్చల్ జిల్లాకు బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఏం అభివృద్ధి చేశాడో వివరించి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరిలో ఓట్లు అడిగే అర్హత ఈటల రాజేందర్ కు లేదని, నరేంద్ర మోడీ తెలంగాణకు చేసింది శూన్యం అని విమర్శించారు. నరేంద్ర మోడీ దేవుడు అని బండి సంజయ్ అంటున్నాడని ఎవరికి దేవుడు, దేవుడి పేరు మీద ఓట్లను దండుకోవడం ఏమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ తరపున మల్కాజ్గిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డిని పెద్ద మెజార్టీతో గెలిపించాలని ఇందుకు గత ఎన్నికల్లో చేసిన పొరపాట్లను మళ్లీ చేయకుండా అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలైన కాంగ్రెస్ బీజేపీలు మేడ్చల్ కు చేసింది శూన్యమని, ఆ రెండు పార్టీలు నమ్మొద్దని పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి అయిన లక్ష్మారెడ్డిని గెలిపించుకుందామన్నారు. తాను పార్టీని విడిచి వెళ్లనని కార్యకర్తలకు అండగా ఉంటానని మల్లారెడ్డి స్పష్టం చేశారు.



# రైతు సమస్యలు వెంటనే పరిష్కరించండి

- మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్,మహేష్ రెడ్డి
- అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేత



లింగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్02)ఃరైతు సమస్యలు వెంటనే పరిష్కరించాలని వికారాబాద్,పరిగి మాజీ ఎమ్మెల్యేలు డా.మెతుకు ఆనంద్,కె.మహేష్ రెడ్డిలు తెలిపారు.మంగళవారం వారు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎండిన అన్ని పంటలకు ప్రతి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి కొనుగోలు చేయడంతో పాటు నష్టపోయిన పంటలని అంచనా వేయాలని కోరారు. సంక్షోభంలో చిక్కుకున్న రైతును ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్,బీఆర్ఎస్ నాయకులు విజయ్‌కుమార్, ప్రభాకర్ రెడ్డి,సుభాన్ రెడ్డి,అశోక్,షఫీ,తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ మెడికల్ కాలేజ్‌లో కాంట్రక్ట్ పద్ధతిలో వివిధ కేటగిరి పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- కళాశాల ప్రిన్సిపల్ కె.నాగమణి

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్02)ః

ప్రభుత్వ వైద్య కళాశాల యందు కాంట్రాక్ట్, గౌరవ వేతనం ప్రాతిపదికన వివిధ కేటగిరీల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ కె.నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రొఫెసర్ 5, అసోసియేటెడ్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 6 పోస్టులు అదే విధంగా గౌరవ వేతనం కింద సీనియర్ రెసిడెంట్ 21 ఖాళీ పోస్టులు ఉన్నాయని తెలిపారు. ఈ పోస్టులకు సంబంధించి అర్హులైన, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఏప్రిల్ 6 తేదీన ఉదయం 9 గంటలకు కళాశాల ప్రిన్సిపల్ ను సంప్రదించాల్సిందిగా ఆమె తెలిపారు. పోస్టుల వివరాలకు సంబంధించి htpps://gmcvikarabad.org/లో ద్వారా తెలుసుకోవాల్సిందిగా ఆమె పేర్కొన్నారు.

# బొంపల్లి గ్రామంలో ఇఫ్తార్ విందు

దోమ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02)ః దోమ మండలపరిధిలోని బొంపల్లి గ్రామంలో ముస్లిం మైనార్టీ సోదరులకు బొంపల్లి జామియా మస్జిద్ లో బొంపల్లి ఎంపీటీసీ రాగాపురం రాములు ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆయన ముస్లిం మైనార్టీ సోదరులకు పండ్లు, ఫలాలు తినిపించి ఉపవాస దీక్షలను వీరవింపజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ముస్లిం సోదరులు ముస్లిం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పోచారం మున్సిపాలిటీలో తాగునీటి సమస్య

## పరిష్కారానికి హెచ్ఎండబ్ల్యూస్ అధికారులు చర్యలు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 02) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గూడ, యంనంపేట్, అన్నోజిగూడ, నారపల్లి ప్రాంతాలలో తాగునీటి సమస్యతో పాటు గత వాటర్ బిల్లులు రద్దు చేసి, స్తంభించిన పైపులైన్లను పునరుద్ధరించాలని కోరుతూ మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, హెచ్ఎండబ్ల్యూస్ ఎండి సుదర్శన్ రెడ్డికి చేసిన వినతి మేరకు మంగళవారం జీఎం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారి చేశారు. మున్సిపాలిటీలో మున్సిపాలిటీ నీళ్ళు, కృష్ణా నీళ్ళు కలసి వస్తున్నాయని, దీనితో అడ్డగోలుగా భారీ మొత్తంలో బిల్లులు వేస్తున్నారని, స్కేల్ జామ్ అయిన మంచినీటి పైపులైన్లను పునరుద్ధరించాలని తను చేసిన వినతి మేరకు స్పందించిన హెచ్ఎండబ్ల్యూస్ ఎండి సుదర్శన్ రెడ్డి, జీఎం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం హర్షనీయమని చైర్మన్ కొండల్ రెడ్డి తెలిపారు.

# రైతులను పట్టించుకోని ప్రభుత్వం : మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 2): కాంగ్రెస్ పార్టీ రైతుల ప్రభుత్వమని చెప్పుకోవడానికి మాత్రమేయని ,పంటలు ,బోర్లు ఎండిపోయిన పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆడిషనల్ కలెక్టర్‌కు రైతుల సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... కష్టాల్లో ఉన్న రైతన్నను ఆదుకోవాలని, ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, రైతు భరోసాను అమలు చేయాలని,రెండు లక్షల రైతు ఋణమాఫీ చేయాలనీ డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా ఆడిషనల్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఇతర ప్రజాప్రతినిధుల బృందం.కరెంట్, నీళ్లు ఇవ్వక పోవడం కాంగ్రెస్ వైఫల్యం అని,ప్రకృతితో వచ్చిన కరువు కాదని,కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.రైతులకు డిసెంబర్ 9 న రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఏప్రిల్ 9 వస్తున్న చేయలేదని,రైతు బంధును పెంచి,రైతు భరోసా గా ఇస్తామని చెప్పి పాత ఎకరాకు 5 వేలు కూడా ఇంకా పూర్తి స్థాయిలో ఇవ్వలేదని, విమర్శించారు.ధాన్యం క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని చెప్పిన విధంగా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ పిలుపు మేరకు రైతుల సమస్యల పరిష్కారానికి నిరసన దీక్షలు,ఆందోళన కార్యక్రమాలు చేపడ తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అరికెపుడి గాంధీ ,ప్రకాష్ గౌడ్,యాదయ్య,సురబి వాణీదేవి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి గారు,జడ్పీటీసీ జంగారెడ్డి, సురసాని సురేందం రెడ్డి, సప్పిడి రాజు,సమేల్‌రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుమారు వందమంది బిజెపి, బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 02): లెనిన్ నగర్ సీనియర్ నాయకులు బి ఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన దాదాపు 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్ లో భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు దాదాపు 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్లో బిజెపి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చేరడం సంతోషకరమైన విశేషమని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో



పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, బాలచందర్, దానయ్య, బాలు, దినేష్,మల్లేష్, వినయ్,ప్రసాద్ శీను రాజు, పార్టీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చింతల్‌కుంటలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

## పెద్ద ఎత్తున పాల్గొన్న బహుజన నాయకులు, అభిమానులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 314వ వర్ధంతి వేడుకలు అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కూరెళ్ల వేములయ్యగౌడ్, కార్యవర్గం ఆధ్వర్యంలో మంగళవారం ఎల్బీనగర్ చింతల్‌కుంటలోని ప్రలవి గార్డెన్స్‌లో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్,, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాయలం మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, మాజీ కార్పొరేటర్ టి. పిసిసి ప్రచార కమిటి కో కన్వీనర్ వజీర్ ప్రకాష్‌గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావు, నరసింహగౌడ్, నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలక్రిష్ణ, ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు బుడ్డ సత్యనారాయణ, బిసి సంఘం రాష్ట్ర నాయకులు కనకాల శ్యాం కురుమ, వనస్థలిపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇరిగి రమేష్, దళిత సంఘం నాయకులు ఆడాల కృష్ణ, ఆడాల నరేష్ మాదిగ, డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్‌గౌడ్, బిక్షపతి సాగర్, అఖిల భారత గౌడ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశం, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ముద్దగౌని నగేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు బోయపల్లి శేఖర్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి చౌట బాలరాజ్‌గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొండ గిరిగౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి దూటి ఏలేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు రాజేష్‌గౌడ్, నక్క ప్రవీణ్‌గౌడ్, నందగిరి



ఆంజనేయులుగౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అయిలి మల్లికార్జునగౌడ్, రాష్ట్ర యువజన విభాగం వరికగ్ ప్రసిడెంట్ కృష్ణగౌడ్, యాదాద్ర భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ వీరమల్ల కార్తీక్‌గౌడ్, జాతీయ కార్యదర్శి దీప దేవిగౌడ్, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రిసడెంట్ పద్మాగౌడ్, ఉపాధ్యక్షురాలు శ్రీ లతగౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కొండ నలినిగౌడ్, ఉపాధ్యక్షురాలు వేముల పుష్పలతగౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు బీమగాని మంజులగౌడ్, సుభాషిని గౌడ్, అంజయ్యగౌడ్, కూరెళ్ల ప్రశాంత్‌గౌడ్, కూరెళ్ల తనూజ్‌గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళ్లు అర్పించారు.

# నాగులూరి నరసింహ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్‌గా నాగులూరి సాయిబాబా

సీతాఫలమండి, మేజర్ న్యూస్: నాగులూరి నర్సింహా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. చిలకలగూడా నాగులూరి జీహెచ్ఎంసి పార్కు ప్రాంగణంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీ ప్రతినిధులు బాధ్యతలు స్వీకరించారు. అసోసియేషన్ చైర్మన్‌గా నాగులూరి సాయిబాబా కొనసాగుతారు. వైస్ చైర్మన్ నర్సింహరావు, ప్రెసిడెంట్ గిరధరబాబు, వైస్ ప్రెసిడెంట్ రాధకృష్ణశర్మ, జనరల్ సెక్రటరీ తుమ్మ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ డీకే సతీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రమోద్‌కుమార్, ట్రెజరర్ ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీనివాసరావు, శ్రీధర్ రెడ్డి, రవిశంకర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ చైర్మన్ నాగులూరి సాయిబాబా మాట్లాడుతూ నాగులూరి నర్సింహా వెల్ఫేర్ అసోసియేష్ ఆధ్వర్యంలో గత రెండు దశాబ్దాలుగా అనేక సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చిలకలగూడా జీహెచ్ఎంసి పార్కును దత్తత తీసుకుని నిర్వహణ బాధ్యతలు స్వీకరించి కొనసాగిస్తున్నామని, జంట నగరాల్లోని పార్కును దత్తత తీసుకొని నిర్వహణ బాధ్యతలు స్వీకరించి కొనసాగిస్తున్నామని, జంటనగరాల్లోని పార్కుల నిర్వహణ పోటీల్లో పలు అంశాల్లో అవార్డులు గెలుచుకున్నామని వివరించారు. నాగులూరి జీహెచ్ఎంసి పార్కును మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, పార్కు వాకర్లు, యోగా అభ్యాసకులు, క్రీడాకారులు, స్థానికులు తమవంతు సహాయసహకారాలు అందించాలని కోరారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ ప్రతినిధులను అభినందించారు.

# శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ శశాంక



బాలాపూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని పోలింగ్ అధికారుల సహాయ పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ శశాంక పరిశీలించారు. మంగళవారం సహాయ రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం-50, చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం 10 పరిధిలోని బడంగ్పేట్ మున్సిపాలిటీ నాదర్గుల్ సమీపంలో స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లుజ్ అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు, పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు ఎన్నికల సమయంలో నిర్వహించవలసిన విధులు ఈవీఎంలు, వివిపీఏటి ల నిర్వహణ ఎన్నికల సమయంలో సమర్పించవలసిన వివిధ రకాలైన నివేదికల గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 521 నుండి 514 పోలింగ్ అధికారులు సహాయ పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్02):వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండల్, మామిడిపల్లి గ్రామానికి చెందిన అప్టోష్ మండల్ అనే వ్యక్తి కాంట్రాక్ట్ పనులు తీసుకుంటాడు. కూలీలను పెట్టి కాంట్రాక్టు పనులు చేస్తాడు. రెండు నెలల క్రితం మామిడిపల్లి గ్రామానికి చెందిన శ్రీనిధి వెంచర్ లో కాంట్రాక్ట్ తీసుకున్నాడు. ఆ పని కోసం ఐదు రోజుల క్రితం పదిమంది కూలీలను తీసుకొచ్చాడు. ఈనెల 31న పనికి సెలవు కాగా, దాదాపు 2:గంటల సమయంలో అతని దగ్గర పని చేసే ఒడిశా రాష్ట్రానికి చెందిన కేశవ్ భూమియా 45 సంవత్సరాలు గల వ్యక్తి భోజనం చేసి బయటికి వెళ్లి తిరిగి రాలేదు.దీంతో చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద అతని గురించి వెతికిన ఫలించలేదు.కావున తగు చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ అప్టోల్ మండల్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అక్రమ అడ్మిషన్లను సహించేదిలేదు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): పాఠశాలలు, కళాశాలల్లో ఇష్టానుసారంగా అక్రమ అడ్మిషన్లు చేసుకుంటే సహించేదిలేదని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రమణ్యం అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని పట్టణ, మండల కేంద్రాల్లో అనేక పాఠశాలలు, కళాశాలల్లో యజమాన్యాలు అడ్మిషన్లకు తెరలేపారన్నారు. అక్రమంగా వసూళ్లు చేస్తున్న అధిక ఫీజును నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆయా పాఠశాలలు, కళాశాలలను అధికారులు అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలన్నారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్ల విషయంలో ఆయా కళాశాలలు ఇప్పటికే అడ్మిషన్లు చేసుకుంటున్నాయని, విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న కార్పోరేట్ కళాశాలలను వెంటనే సీజ్ చేయాలన్నారు.

## రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ ,

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్లే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిం చు కుందామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి గారిని, మాజీ కార్పొరేటర్లు భాను ప్రసాద్, జానకి రామరాజు లను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, కృాఎష్ణ ముదిరాజ్, కిరణ్, భాస్కర్, జి.రవి, యాదగిరి, మహేష్, రాజేందర్, బాలస్వామి సాగర్, తదితరులు పాల్గొన్నారు.